జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

గురువారం 2 ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10


## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నూతన రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యులు

### బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపిన చింతల మాణిక్య రెడ్డి





## మైలార్దేవుపల్లిలో హైడ్రా భారీ ఆపరేషన్,

# 100 కోట్ల భూమిని కాపాడిన హైడ్రా

- క్రీడామైదానంలో అక్రమ కట్టడాలు
- 5 నిర్మాణదశలో ఉన్న భవనాలను పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేత
- కబ్జారాయుళ్ళ నుండి 100 కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా
- హైడ్రా క్రీడా మైదానాన్ని కాపాడడంతో స్థానికుల హర్షం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్దేవుపల్లిలో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. 6,500 గజాల క్రీడమైదానాన్ని కాపాడింది. దీని విలువ రూ. 100 కోట్లవరకు వుంటుందని అంచనా. హెచ్ఎండిఏ అనుమతి పొందిన లేఔట్లో స్పష్టంగా క్రీడామైదానం అని పేర్కొన్నా ఆక్రమణలకు తెగబడిన వారికి కూల్చివేతలతో బుద్ధి చెప్పింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం మైలార్దేవుపల్లి విలేజ్ శాస్త్రిపురం కాలనీలో హైడ్రా బుధవారం భారీ ఆపరేషన్ నిర్వహించింది. 188 ఎకరాల హుడా అనుమతి పొందిన లేఔట్లో క్రీడాస్థలం కోసం కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా తొలగించింది. జీ ప్లస్ 3 అంతస్తుల

## అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



బోయిన్ పల్లి, ఏప్రిల్ 01. (ప్రజా జ్యోతి): అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా గురువారం బొల్లారం లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించి దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నా యకులు కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ కదిర్వన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అరవింద్, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు శరత్, రామ్ పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే అక్రమ కార్యకలాపాలను సహించబోము

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా
- అక్రమ గ్యాస్ సిలిండర్లు, కుళ్ళిన మాంసం, కల్తీ ఐస్‌క్రీమ్ కేంద్రాల పైన టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడులు



## అల్వాల్‌లో చికెన్ షాపుల బంద్

- ఫుడ్ లవర్స్‌కు డబుల్ షాక్
- మార్జిన్ పెంపు డిమాండ్‌తో 141 దుకాణాల సమ్మె
- సరఫరా నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు



# గ్రామం అభివృద్ధిలో పురోగమించడమే లక్ష్యం

## సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్
## నూతన డ్వాక్రా భవన నిర్మాణానికి భూమి పూజ



**యాచారం, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** గ్రామం మౌలిక వసతుల కల్పనలో అన్ని విధాలుగా పురోగమించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ చెప్పారు. మేడిపల్లి నక్కర్తలో నూతనంగా డ్వాక్రా బిల్డింగ్ భవనం మంజూరు అయ్యింది. నక్కర్త ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ వద్ద డ్వాక్రా భవన నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ చేయడంతో పాటు ముగ్గు పోశారు. ప్రణాళిక మేరకు అభివృద్ధి పనుల్ని ఎప్పటికప్పుడు గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తున్నామని సర్పంచ్ చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవడం వల్ల గ్రామం మరింత పురోభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి మరింత సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, ఏపీఎం రవీందర్, సీసీ గణేష్, వివోఏ సునీత, ఆయా పార్టీల నాయకులు, మహిళా సంఘాల నాయకులు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలితోనే ప్రజా చైతన్యం సాధ్యం

- జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్, ఉపాధ్యక్షురాలు శారద
- ఘనంగా పిఎన్ఎమ్ మండల 3వ మహాసభలు
- ఈనెల 4, 5న ఇబ్రహీంపట్నంలో జిల్లా మహాసభలు



**యాచారం, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** మండల ప్రజా నాట్యమండలి మూడవ మహాసభలు మేడిపల్లిలో ఘనంగా నిర్వహించారు. ప్రజానాట్యమండలి జెండాను ఆవిష్కరించి సర్దార్ అస్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్ ఉపాధ్యక్షురాలు శారద మాట్లాడుతూ నిరంతరం ఆటలు పాటల రూపంలో ప్రజా సమస్యల పై ప్రజల్ని చైతన్యం చేయడం ప్రజానాట్యమండలి కళాకారులకి సాధ్యమవుతుందని అన్నారు కళా రంగంలో కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అన్నారు. కళాకారులకు గుర్తింపు కార్డులు, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఏప్రిల్ 4, 5 న ఇబ్రహీంపట్నంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 9 మందితో నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కంబాలపల్లి జంగయ్య, కార్యదర్శిగా వడ్డే మోని భూషణ్, ఉపాధ్యక్షులుగా దంతుక రాములు, సహా కార్యదర్శిగా మొగులయ్య, సభ్యులు జంగయ్య, యాదయ్య, ప్రజాసంఘాల బాధ్యులు ఆలంపల్లి నరసింహ, చందు నాయక్ ఆలంపల్లి జంగయ్య లాజర్, ఎం ఎంజే వినోద్ కుమార్, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకలకు తాడుబందు దేవస్థానం సర్వం సిద్ధం

హనుమాన్ జయంతి సందర్భంగా తాడుబందు ఆలయం ముందు ఏర్పాటు చేసిన చలువ పందిరి

. తాడుబందు దేవాలయం ముందు ఏర్పాటు చేసిన అ-యోధ్యరామ మందిరం నమూనా భారీ కటౌట్

. విజయ యాత్రకు స్వాగతం పలకడానికి ఏర్పాటు చేసిన ఆకర్షణీయ స్వాగత తోరణాలు

. రంగురంగుల పూలతో అందంగా ముస్తాబైన ఆలయం లోపలి భాగం

. ఆలయ పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్న పోలీసులు

. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు

. చలువ పందిరులు ఏర్పాటు చేసిన దేవస్థానం అధికారులు









**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):** హనుమాన్ విజయ యాత్ర వేడుకల నేపథ్యంలో సికింద్రాబాద్ తాడుబందు వీరాంజనేయ స్వామి దేవస్థానం సహా బోయిన్‌పల్లి, కంటోన్మెంట్ ప్రాంతంలోని ప్రముఖ ఆంజనేయస్వామి ఆలయాలు భక్తుల రాకకు సర్వం సిద్ధమయ్యాయి. వేలాదిమంది భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, ప్రత్యేక పూజలు, ప్రసాద వితరణ, ఉచిత అన్నదాన కార్యక్రమాలు, భద్రతా ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ప్రసిద్ధ తాడుబందు దేవస్థానంలో హనుమాన్ విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు, పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేశారు. హనుమాన్ దీక్షాధారులు, భక్తులు లక్షకు పైగా తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేయడంతో పాటు త్వరిత దర్శనానికి ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం, ప్రసాదం కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి నరేందర్ తెలిపారు. అలాగే సాధారణ భక్తులతో పాటు విఐపి, వివిఐపి దర్శనాల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం వాహనాల పార్కింగ్ స్థలాలు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజు ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

**భక్తుల సౌకర్యార్థం పూర్తి ఏర్పాట్లు: ఈఓ నరేందర్**

హనుమంత్ విజయోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈఓ నరేందర్ తెలిపారు. ఉదయం 5:30 గంటలకు హారతి అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభమవుతుందని చెప్పారు. సాధారణ భక్తులు, వీఐపీ , వివిఐపిలకు వేర్వేరు క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**విజయ యాత్రకు భారీ బందోబస్తు: ఏసీపీ గోవుపాల కృష్ణమూర్తి**

హనుమాన్ విజయ యాత్రకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఏసీపీ గోవుపాల కృష్ణమూర్తి తెలిపారు. ఆలయ పరిసరాల్లో ప్రతి ప్రాంతాన్ని సీసీ కెమెరాలతో పర్యవేక్షణలో ఉంచామని చెప్పారు. విజయ యాత్రకు వచ్చే భక్తులు పోలీసులకు సహకరించి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నూతన రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యులు

## బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపిన చింతల మాణిక్య రెడ్డి





**అల్వాల్ ఏప్రిల్1 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ నూతన రాష్ట్ర కార్య నిర్వహక సభ్యులు చింతల మాణిక్య రెడ్డి , శ్రీనివాస్ వర్మ లు బుధవారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రారావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర నూతన కార్య నిర్వహక సభ్యులుగా నియమించినందుకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యులు చింతల మాణిక్ రెడ్డి,శ్రీనివాస్ వర్మ,దండే సూర్య,అల్వాల్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో చికెన్ షాపుల బంద్

**- ఫుడ్ లవర్స్‌కు డబుల్ షాక్**

**మార్జిన్ పెంపు డిమాండ్‌తో 141 దుకాణాల సమ్మె --**

**సరఫరా నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు**





**అల్వాల్, ఏప్రిల్1 (ప్రజా జ్యోతి)**అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు అల్వాల్ పరిధిలోని కంపెనీ అవుట్లెట్లతో సహా మొత్తం 141 చికెన్ దుకాణాలు సమ్మెలో పాల్గొని షట్టర్లు మూసివేశాయి. ఇప్పటికే ఎల్పీజీ వాణిజ్య సిలిండర్ల ధరల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు, తాజా బంద్ మరో దెబ్బగా మారింది. ఈ బంద్ కారణంగా చికెన్ బిర్యానీ, కబాబ్, చికెన్ 65, లాలీపాప్, ఫ్రైడ్ చికెన్ వంటి వంటకాల సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ముఖ్యంగా ఫుడ్ ప్రియులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పెరుగుతున్న అద్దెలు, కార్మికుల వేతనాలు, విద్యుత్ బిల్లులు వంటి ఖర్చులు వ్యాపారాన్ని భారంగా మారుస్తున్నాయని తెలిపారు. అయితే, పౌల్ట్రీ కంపెనీలు రిటైల్ వ్యాపారులకు సరైన మార్జిన్ ఇవ్వడంలో విఫలమవుతున్నాయని ఆరోపించారు. గతంలో కిలో చికెన్‌పై రూ. 35 నుంచి రూ. 40 వరకు మార్జిన్ ఇచ్చేవారని, ప్రస్తుతం దానిని రూ. 25కు తగ్గించడం వల్ల నష్టాలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. కనీసం కిలోకు రూ. 40 మార్జిన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వేసవి కాలంలో కోళ్ల ఉత్పత్తి తగ్గిపోవడంతో పాటు నిర్వహణ ఖర్చులు పెరిగాయని, ఈ పరిస్థితుల్లో తక్కువ మార్జిన్‌తో వ్యాపారం కొనసాగించడం అసాధ్యమని అన్నారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడంతో పెద్ద పౌల్ట్రీ సంస్థలు అన్యాయంగా ధరలను నిర్ణయిస్తున్నాయని విమర్శించారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు దుకాణాలు మూసివేయడం తప్ప మరో మార్గం లేదని స్పష్టం చేశారు. ఈ సమ్మెలో సుదర్శన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ

# విద్యుత్ కాంతుల్లో హనుమాన్ దేవస్థానం

**- విద్యుత్ దీపాలతో కళకళలాడుతున్న తాడ్‌బండ్ శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం**



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** హనుమాన్ జయంతి సందర్భంగా తాడ్‌బండ్‌లోని శ్రీ తాడ్‌బండ్ వీరాంజనేయస్వామి దేవస్థానం విద్యుత్ దీపాలతో ఆకట్టుకునేలా అలంకరించబడింది. గురువారం జరగనున్న హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం అంతటా రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. రాత్రి సమయంలో ఆలయం వెలుగులతో మరింత అందంగా మెరిసిపోతూ భక్తులను ఆకర్షిస్తోంది. వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశముండటంతో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# దేవాలయం లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా గణేష్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ డివిజన్ పరిదిలోని పంచమి కాలనీ శ్రీ మరెమ్మ దేవాలయం లో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం శ్రీ మణికంఠ సేవా సమితి అన్న ప్రసాద వితరన ట్రస్ట్ ఆధ్వర్యంలో గురు స్వామి సంగమేష్, జిల్లా వెంకటేష్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి జన్మ తీతి ఉత్తరా నక్షత్ర జన్మదినం శబరిమలలో అయ్యప్ప స్వామి విశేష పూజ కార్యక్రమాలు అందుకోవడం అందులో భాగంగా ఇక్కడ ఆయప్పను భక్తి శ్రద్ధలతో పడిపూజను నిర్వహించి పల్లకి ఊరేగింపు తోపాటు అన్న ప్రసాద కార్యక్రమంలో నేను పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన కమిటీ సభ్యులకు, అయ్యప్ప కృప ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతున్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పట్వారీ శశిధర్, సందీప్, మనేపల్లి గోపి, విజయ్, సత్యనారాయణ, అరుణ్, రాంచెందర్, సందీప్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మైలార్దేవుపల్లిలో హైడ్రా భారీ ఆపరేషన్,

# 100 కోట్ల భూమిని కాపాడిన హైడ్రా

**- క్రీడామైదానంలో అక్రమ కట్టడాలు**
**- 5 నిర్మాణదశలో ఉన్న భవనాలను పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేత**
**- కబ్జా రాయుళ్ళ నుండి 100 కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా**
**- హైడ్రా క్రీడా మైదానాన్ని కాపాడడంతో స్థానికుల హర్షం**





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్దేవుపల్లిలో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. 6,500 గజాల క్రీడమైదానాన్ని కాపాడింది. దీని విలువ రూ. 100 కోట్లవరకు వుంటుందని అంచనా. హెచ్‌ఎండిఏ అనుమతి పొందిన లేఔట్లో స్పష్టంగా క్రీడామైదానం అని పేర్కొన్నా ఆక్రమణలకు తెగబడిన వారికి కూల్చివేతలతో బుద్ధి చెప్పింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం మైలార్దేవుపల్లి విలేజ్ శాస్త్రిపురం కాలనీలో హైడ్రా బుధవారం భారీ ఆపరేషన్ నిర్వహించింది. 188 ఎకరాల హుడా అనుమతి పొందిన లేఔట్లో క్రీడాస్థలం కోసం కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా తొలగించింది. జీ ప్లస్ 3 అంతస్తుల నిర్మాణ దశలో ఉన్న భవనాలు ఐదింటిని హైడ్రా తొలగించింది. మరో రెండు సింగిల్ రూమ్ నిర్మాణాలను తొలగించింది. 1,800ల ప్లాట్లకు పైగా ఉన్న ఈ లేఔట్ ప్రకారం 6,500 గజాల స్థలాన్ని ప్లే గ్రౌండ్ కోసం కేటాయించారు. క్రీడస్థలానికి కేటాయించిన స్థలం అని తెలిసి కూడా గత 3 సంవత్సరాలుగా నోటరీ మీద స్థానికంగా ఉన్న కబ్జాదారులు ప్లాట్లుగా అమ్మేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. జిహెచ్‌ఎంసి గతంలో నోటీసులు కూడా ఇచ్చింది. 2024లో కూల్చివేస్తామని ఆర్డర్లు కూడా జారీ చేసింది. అయినా పట్టించుకోకుండా అక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయి. యిదే విషయమై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు, జిహెచ్‌ఎంసి, రెవెన్యూ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో



పరిశీలించింది. లేఔట్ ప్రకారం క్రీడాస్థలం కోసం కేటాయించిందని నిర్ధారణ చేసుకుంది. నిర్మాణాలు చేపట్టవద్దని వెంటనే హైడ్రా హెచ్చరించింది. బుధవారం ఉదయం ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 5 నిర్మాణంలో ఉన్న భావనలతో పాటు రెండు చిన్న గదులతో నిర్మించిన వాటిని తొలగించింది. ఇంకో రెండు భవనాల్లో ఇప్పటికే నివాసాలు ఉండడంతో వాటిని మినహాయించింది. క్రీడామైదానం అందుబాటులోకి రావడంతో శాస్త్రిపురం కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. హైడ్రాకు ఫిర్యాదు చేయగానే చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆక్రమణలు అడ్డుకుంటే భయపెట్టారని.. హైడ్రా రావడంతో క్రీడాస్థలం కాపాడుకోగలిగామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించిందని సంతోషం వ్యక్తం చేశారు.

# కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలి

**-సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్**
**- సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్ల అమలును నిరసిస్తూ కాటేదాన్ చౌరస్తాలో బ్లాక్ డే నిరసనలు**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)** కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్ డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు నిరసిస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ చౌరస్తా లో ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ రాస్తారోకో నిర్వహించి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మైలార్దేవుపల్లి డివిజన్ కన్వీనర్ భాస్కర్ మాట్లాడుతూకార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లు-2022ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి హామీ ఇచ్చారు, తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే కాకుండా చేతలలో కూడ అమలు చేయమని అసెంబ్లీలో



తీర్మానం చేస్తూ హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలనీ, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంలో కార్మిక వర్గం అంతా ఐక్యంగా సిద్ధపడి ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు కిషోర్ కుమార్, శశికాంత్, దత్తు,ప్రవీణ్, సచిన్ మల్లేష్,లక్ష్మణ్, భాస్కర్,సయ్యద్ మజీద్, అలీ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ధీక్ష స్వాముల సందడి ప్రారంభం

**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి జోన్ ఆల్విన్ కాలనీ సర్కిల్ పాపిరెడ్డి నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో హనుమాన్ దీక్ష స్వాముల సందడి మొదలైంది. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో స్వాములు మండల దీక్షలు చేపట్టారు. శంకర్ గురు స్వామి ఆధ్వర్యంలో అన్న వితరణశంకర్ గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం హనుమాన్ మాల దీక్ష స్వాముల కోసం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వాములు పెద్ద ఎత్తున హాజరై శ్రీరామ హనుమాన్ భక్తి పాటలతో భజన చేసిన అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించారు



# రానున్న ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

- రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ చంద్రశేఖర్ జీ
- పార్టీ బలోపేతానికి శిక్షణ శిబిరాలు ఎంతో కీలకం
- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాషా
- విజయవంతంగా ముగిసిన మండల బీజేపీ శిక్షణ శిబిరం




**యాచారం, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ చంద్రశేఖర్ జీ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో 2 రోజుల పాటు ఘనంగా నిర్వహించిన శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగాచంద్రశేఖర్ జీ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలు ప్రస్తుతం మార్పు కోరుకుంటున్నారని, బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని అన్నారు. రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలన, అభివృద్ధి లోపం వంటి సమస్యలతో ప్రజలు విసిగిపోయారని, ఈ పరిస్థితుల్లో బీజేపీకి విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లి ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో బలమైన నిర్మాణం ఉంటేనే ఎన్నికల్లో విజయాన్ని సాధించగలమని, అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాషా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శిక్షణ శిబిరాలు ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి కార్యకర్త ఒక నాయకుడిగా తయారవ్వాలని, ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విజయ్ నాయక్ మాట్లాడుతూ, ఈ శిక్షణ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. యాచారం మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసి, రాష్ట్రంలో పార్టీ విజయానికి తమ వంతు పాత్ర పోషిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అంజయ్య యాదవ్, పాపయ్య గౌడ్, రవీందర్, జగదీష్, రాజు, పురుషోత్తం, పగడాల శ్రీశైలం తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడ స్మశాన వాటికను పరిశీలించిన పిఏసి చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడా లో గల స్మశాన వాటిక ను మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్,రవీందర్ ముదిరాజు తో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ... కొత్తగూడా స్మశాన వాటిక ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని,అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని,స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ ను నిర్మిస్తామని, ప్రహరీ గోడ ను పునరుద్ధరిస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. స్మశాన వాటిక ను సకల సదుపాయాలతో,అన్ని హంగులతో సుందరవనంగా మరో మహా ప్రస్థానం లాగా చేపట్టడం జరుగుతుంది అని,అదేవిధంగా స్మశాన వాటిక లో ఆహ్లాదకరమైన,ప్రశాంత వాతావరణం కలిపించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగినది అని,మనిషి మరణాంతరం చివరి దశలో అంత్యక్రియలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రకాల వసతుల కలిపించడం జరుగుతుంది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియసారు .ఈ కార్యక్రమంలో ప్రజలు,నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు నల్ల లేబర్ కోడ్ ల వల్ల కార్మికుల జీవితాలు అగమ్యగోచరం

### -కార్మికులకు చీకటి రోజు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్

**బాలానగర్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలనగర్ పారిశ్రామిక ప్రాంతంలో దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపు లో భాగంగా సిఐటియు బాలానగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ అములు తెస్తు తెస్తున్న చట్టాలు కార్మికులను చీకట్లో జీవించేలా లేబర్ కోడ్ లో తీసుకు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కార్మికుల బ్లాక్ డే గా కార్మికుల కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటాలు కొనసాగుతాయని బడా కార్పోరేట్ సంస్థలకు అనుకూలమైన చట్టాలను చేస్తూ బడా కార్పోరేట్లు మరింత కార్మికుల రక్తాన్ని దోచుకోవడం కోసమే ఈ నాలుగు నల్ల చట్టాలను తెస్తున్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత




లేదు, 8 గంటల పని విధానం నుండి 12 గంటల పని విధానం తీసుకువస్తూ యాజమాన్యాలకు అనుకూలమైన నాలుగో లేబర్ కోర్టులు తెచ్చారు. కార్మిక వర్గం తిరగబడే సమయం ఆసన్నమైందని కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ఓటు బ్యాంకుతో బుద్ధి చెప్పాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిచినో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ యాదవ రెడ్డి, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ లో ఘనంగా ఉత్తర జన్మ నక్షత్రం కార్యక్రమాలు

### పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫతేనగర్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి జన్మ నక్షత్ర వేడుకలు శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఉత్తర జన్మ నక్షత్రం సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయం దేవస్థానంలో ఉన్న అయ్యప్ప స్వామి వారికి ఫతేనగర్ గురు స్వాములతో కలిసి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తుల నినాదాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. అలాగే కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, కరుణాకర్, గట్ల శేఖర్, సురేందర్ నాయుడు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. భారీ సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని భక్తి, శ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో ఫతేనగర్ ప్రాంతం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్న భాషిత కాలేజీ

### -తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ నాయకుల డిమాండ్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ తరఫున గొల్ల జాన్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కుందన్ యాదవ్‌తో కలిసి అకాడమిక్ జాయింట్ సెక్రటరీ కె. వసుంధరా దేవి కి బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్న భాషిత కాలేజీపై తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐడీపీఎల్, కుత్బుల్లాపూర్‌లో ఉన్న భాషిత కాలేజీలో జరుగుతున్న అక్రమ, అసురక్షిత కార్యకలాపాలపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సంస్థ 5వ అంతస్తులో ఫైర్ ఎన్ ఓ సి లేకుండా, అగ్నిమాపక భద్రతా నిబంధనలు, నేషనల్ బిల్డింగ్ కోడ్‌కు విరుద్ధంగా హాస్టల్ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ నిర్లక్ష్య చర్యలు విద్యార్థుల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తున్నాయి. పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, కాలేజీ యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోంది.

అదేవిధంగా, అవసరమైన భద్రతా ప్రమాణాలు పరిశీలించకుండా అదే సంస్థకు పరీక్షా కేంద్రం కేటాయించడం ఆందోళనకర విషయం. ఇది సంబంధిత అధికారుల పర్యవేక్షణపై తీవ్రమైన సందేహాలను లేవనెత్తుతోంది.

**ఎన్ ఎస్ యు ఐ తరఫున మా డిమాండ్లు**

సంస్థపై తక్షణ సమగ్ర తనిఖీ నిర్వహించాలి. కాలేజీకి కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని వెంటనే రద్దు చేయాలి. నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యం చేసిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి. తక్షణ చర్యలు తీసుకోకపోతే, ఈ విషయాన్ని హైకోర్టు, విజిలెన్స్ సంస్థల దృష్టికి తీసుకెళ్లి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామని హెచ్చరించారు.



విద్యార్థుల భద్రత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలి.

# నక్కలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం

## సర్పంచ్ మంగళారం యదయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు లబ్ధి

## పాలకవర్గం సభ్యుల సమక్షంలో చిన్నారులకు సహాయం



**మొయినాబాద్ ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి)**ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పెద్దల సూచనలునక్కలపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించిన దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మంగళారం యదయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నారుల కోసం ప్రభుత్వం అందించిన ఈ దుస్తులను పాలకవర్గం సభ్యులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్, వార్డు సభ్యులు మల్లేష్, శ్రావంతి, జీవన్, తేజ శ్రీ, స్వాతి, రవీందర్, అశ్విని, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, అంగన్‌వాడీ టీచర్ కాంతమ్మ, ఆశా వర్కర్ యాదమ్మ, ఆయా అనసూయతో పాటు విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గ్రామంలోని చిన్నారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో మరింత చైతన్యాన్ని తీసుకువస్తాయని, భవిష్యత్తులో కూడా ప్రజల సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని సర్పంచ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి

## -ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన చుక్కాపూర్ గ్రామస్థులు



**తలకొండపల్లి ఏప్రిల్01 (ప్రజాజ్యోతి):** చుక్కాపూర్ గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి చుక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ...గ్రామంలోని ప్రధాన సమస్యలైన సిసి రోడ్లు,అండర్ డ్రైనేజీ సమస్య,గ్రామానికి 24 గంటల విద్యుత్ సరఫరాలను అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. అలాగే గ్రామంలో మంచినీటి సమస్య ఎక్కువ అవుతుందని 1లక్ష లీటర్ల సామర్థ్యం కలిగిన తాగునీటి వాటర్ ట్యాంక్ ఎర్పాటు చేయాలన్నారు. మండలంలో పెద్ద గ్రామపంచాయతీలలో చుక్కాపూర్ గ్రామ కూడా ఉందని గ్రామంలో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని,నూతనంగా బ్యాంకు శాఖను ఏర్పాటు చేసి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేయాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి యాదయ్య, 8వ వార్డు సభ్యులు కాడిగే. లావణ్య చంద్రకుమార్, 5వ వార్డు సభ్యులు కాడిగే. రాకేష్ తదితరులు ఉన్నారు.

# పేదింటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా చేయూత



**తలకొండపల్లి ఏప్రిల్01 (ప్రజాజ్యోతి):** నిరుపేదలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరంతరం అండగా ఉంటామని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెరటేష్ అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ తాండాలో నిరుపేద కుటుంబానికి చెందిన కేతావత్ చంద్రుకు ఇంటి స్లాబ్ వేయుటకు 60 సంచుల సిమెంట్‌ను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించడం జరిగింది. ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వేంకటేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ తండా సర్పంచ్ సభావత్ రమేష్ నాయక్,వార్డు సభ్యులు చీపిరి శ్రీశైలం,బురిగల యాదగిరి,మూడవత్ కుమార్,నుంసావత్ శ్రీను,మూడవత్ రాము పాల్గొనడం జరిగింది.

# పదవీ విరమణ ఉద్యోగానికి తప్ప మనిషికి కాదు

## - అన్ని వృత్తుల కంటే ఉద్యోగ వృత్తి వెలకట్టలేనిది

## - గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బేగరి రాజు

## -విద్యార్థుల మధ్య అంగరంగ వైభోగంగా పిజిటి తెలుగు దంతోజు సత్యం పదవీ విరమణ వేడుకలు

## - చిలుకూరు గురుకుల పాఠశాలలో ఆట పాట కళవృత్యాలతో సభ ప్రాంగణం మారుమోగింది



**మొయినాబాద్ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి)** ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికి తప్ప వ్యక్తికి కాదని చిలుకూరు పేరెంట్స్ కమిటీ చైర్మన్ బేగరి రాజు అన్నారు మంగళవారం నాడు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలడ కళాశాల లో గత 36 సంవత్సరాలుగా సుదీర్ఘంగా సేవలందించిన పీజిటి తెలుగు మాస్టర్ దంతోజు సత్యం ను పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా జ్యోతి ప్రజలను అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సభాధ్యక్షులు గురుకుల పాఠశాలడ కాళశాల ప్రధానాచార్యులు శౌరి రాజు మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులను తన జ్ఞానం ద్వారా జ్ఞానవంతులను చేసినటువంటి సత్యంను అభినందించారు దేశంలో టీచర్ అనే వృత్తి అన్నిటికంటే గొప్ప వృత్తి అని టీచరుగా పనిచేయడం అంటే ఈ జీవితానికి ఒక స్వార్ధకత ఉంటుందని అలాంటి వృత్తిని ఎంచుకున్న సత్యం ని అభినందించారు వారు చేసిన సేవలను కొనియాడారు శ్రీ శ్రీ చెప్పినట్లుగా విద్యార్థి భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమైనట్టు భవిష్యత్తు నిర్మాణం అవుతుందని చెప్పినటువంటి మాటలను గుర్తు చేశారు, చిలుకూరు పేరెంట్స్ కమిటీ చైర్మన్ బేగరి రాజు మాట్లాడుతూ అలనాడు చిన్నతనములో గురువులు చెప్పిన పాఠాలు విన్న ప్రయోజకుడై నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు సత్యం ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని భవిష్యత్తు తరాల విద్యార్థులు ఉపాధ్యాయుల జీవిత పాఠాలను పుస్తక పాఠాలను వింటూ చదువుకొని వారు కూడా ప్రయోజకులు కావాలని గొప్ప స్థాయిలో ఉండాలని జీవితంలో పదవి విరమణ తప్పదని అది వ్యక్తికే విరమణ తప్ప జ్ఞానానికి కాదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపల్ అశోక్ బాబు, ఉపాధ్యాయులు దేవేందర్ గౌడ్, లక్ష్మణరావు, మల్లయ్య, రవీందర్, పిడి ఆదిబాబు పిటి గురువయ్య, విష్ణు, సునీత, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, చిలుకల శ్రీకాంత్, బుడుదుల శ్రీనివాస్ కృష్ణారావు, మహేష్, సంజీవ తదితరులు పాల్గొన్నారు,

# నక్కలపల్లి గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు

## - 5 లక్షల హెచ్ఎండిఏ నిధులతో 100 వీధి దీపాల ఏర్పాటు ప్రారంభం

## - గ్రామంలో భద్రత, సౌకర్యాల పెంపుపై ప్రజల హర్షం



**మొయినాబాద్ ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి)** నక్కలపల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా మరో కీలక మైలురాయి నమోదు అయింది. గ్రామంలో ?5 లక్షల హెచ్ఎండిఏ నిధులతో 100 వీధి దీపాలను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీ మంగళారం యదయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో రాత్రి వేళల్లో వెలుగులు పెరగడంతో ప్రజలకు సౌకర్యం కలగనుంది. ఈ సందర్భంగా మోయినాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మరియు ఉప సర్పంచ్ గౌండ్ల నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ... వీధి దీపాల ఏర్పాటు వల్ల రాత్రి సమయంలో ప్రజలకు మెరుగైన వెలుగు లభిస్తుందని తెలిపారు. ఇది గ్రామ భద్రతకు తోడ్పడటమే కాకుండా అభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. గ్రామం వెలుగులతో నిండిపోవడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ నూతన పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగళారం యదయ్య, ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్, వార్డు సభ్యులు మల్లేష్, జీవన్, తేజశ్రీ, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, నాయకులు గౌరి రవి, రాజు గౌడ్, నవీన్, భాను గౌడ్, శ్రీకాంత్, విశాల్, సమీర్, జంగయ్య, సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అల్వాల్‌లో లేబర్ కార్డుల పంపిణీ

## -కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్మికులకు లబ్ధి





**అల్వాల్ ఏప్రిల్1 (ప్రజా జ్యోతి)** అల్వాల్ ప్రాంతంలో కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన లేబర్ కార్డు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ముందుగా దరఖాస్తు చేసుకున్న కార్మికులకు లేబర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో నిర్వహించబడగా, పెద్ద సంఖ్యలో కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్మికుల అభివృద్ధి మరియు సంక్షేమం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. లేబర్ కార్డు కలిగి ఉండటం ద్వారా కార్మికులు పలు సంక్షేమ పథకాలు, బీమా సదుపాయాలు, ఆర్థిక సహాయం వంటి ప్రయోజనాలు పొందగలరని వివరించారు. ప్రతి అర్హత గల కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే, కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు చేరవేయడంలో స్థానిక నాయకులు కీలక పాత్ర పోషించాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తాను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని, వారి అభ్యర్థనలను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రామంతపూర్‌లో డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం



**ఉప్పల్, ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి** శ్రీ రామ కాలనీ, స్ట్రీట్ నం. 12 రామంతపూర్ డివిజన్ తీవ్రంగా ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను స్థానికులు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై వెంటనే స్పందించిన రఫీక్ వాటర్ వర్క్స్ అధికారులతో తక్షణం మాట్లాడిస్వయంగా అక్కడికి చేరుకొని పనులను పర్యవేక్షిస్తూ సమస్యను తక్షణమే పరిష్కరించారు. ఈ సందర్భంగా రిషిక్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు నా బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సమస్యలు త్వరలోనే ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో చర్చించి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రజల పట్ల స్పందన చూపిన నాయకుడు, తక్షణ చర్య త్వరిత పరిష్కారం శాశ్వత పరిష్కారానికి ముందడుగు ప్రజల సమస్యలే మా అజెండా పరిష్కారమే మా లక్ష్యంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొగిలి లింగం లఘు సాని శ్రీనివాస్ గౌడ్ నరసింహ ఎండీ మథిన్ ఎండీ నయీమ్ తోట శంకర్ సూరి ఐకాన్ స్వామి మధు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్ర విజయవంతం చేద్దాం రండి తరలి రండి

## - ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** గురువారం నాడు హనుమాన్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ లో జరిగే భారీ విజయ యాత్ర విజయవంతం చేయాలని దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పిలుపు ఇచ్చారు హానుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, హనుమాన్ శోభయాత్ర విజయవంతం చేద్దాం: రండి తరలి రండి అని ఎల్. బి. నగర్ శాసనసభ్యులు . దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు బి. ఎన్. రెడ్డి. నగర్ చౌరస్తా నుండి సాహెబ్ నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తి,శక్తి,ఐక్యతకు ప్రతీకగా నిర్వహించే ఈ భవ్య హనుమాన్ శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మరియు పలువురు మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు,నాయకులు విచ్చేయనున్నారు అని తెలిపారు.



# లో వోల్టేజ్ సమస్యపరిష్కారానికి ఆకారపు అరుణ్ పటేల్ కృషి



**ఉప్పల్, ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లో వెంకట సాయి నగర్ కాలనీ ప్రజలకు అండగా ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ నిలిచారు. వెంకట సాయి నగర్ కాలనీలో కొన్నేళ్లుగా లో వోల్టేజ్ సమస్య కారణంగా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ముందుకు వచ్చారు. కాలనీలోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న ఆయన, కాలనీ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి టీం సభ్యులతో కలిసి ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ ఏఈ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఈ కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అరుణ్ పటేల్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వం, సహకారంతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న ప్రతి ప్రజా సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు వెంకట సాయి నగర్ కాలనీలో నెలకొన్న విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందే వరకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు ఆర్. గోవింద్, జి. అశోక్, సి హెచ్ శ్రీనివాస్ గౌడ్, నవీన్, విద్యాసాగర్, రమేష్, రాజు , రామకృష్ణ , భూపతి నరసింహ, శివకుమార్ , రమేష్ యాదవ్ , లక్ష్మణ్, పరశురాం, ఐలేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుతంగా హనుమాన్ జయంతి జరుపుకోవాలి: సి.ఐ తిరుపతి రాజు

**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి):** హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించాలని బోయిన్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సి. ఐ) తిరుపతి రాజు సూచించారు. గురువారం నిర్వహించనున్న హనుమాన్ జయంతి శోభాయాత్రలు, ప్రత్యేక పూజల దృష్ట్యా పోలీసు శాఖ తరఫున అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు, యువకులు ఎలాంటి అల్లర్లు, గందరగోళాలకు తావు ఇవ్వకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. శోభాయాత్రలు నిర్వహించే నిర్వాహకులు ముందుగా నిర్ణయించిన మార్గాల్లోనే యాత్రలు కొనసాగించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. పండుగ సందర్భంగా అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టమ్‌లు, అనుమతి లేకుండా వాహన ర్యాలీలు నిర్వహించకూడదని హెచ్చరించారు. ప్రజలు పరస్పర సహకారంతో హనుమాన్ జయంతి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సి. ఐ తిరుపతి రాజు తెలిపారు. భక్తుల భద్రత కోసం ప్రధాన దేవాలయాలు, శోభాయాత్ర మార్గాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.



# మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ చొరవతో రోడ్డు పనులు ప్రారంభం



**ఉప్పల్, ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి** బీరప్ప గడ్డ డివిజన్లోని సత్యనారాయణ కిరాణా షాప్ పక్కన ఉన్న వీధిలో సిసి రోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు బస్తీలో ని ప్రజల అభ్యర్థన మేరకు కాంట్రాక్టర్ గత 20 రోజులుగా మొదలు పెట్టిన సీసీ రోడ్డు పనులను పూర్తి చేయడం లేదని ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దృష్టికి తీసుకురావడం జరిగింది, వెంటనే కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఉన్నత అధికారులతో మాట్లాడి కాంట్రాక్టర్ తో పనులు మొదలు పెట్టించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ 15 రోజుల్లో కాంట్రాక్టర్ పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని మార్చి నెల కావడంతో కాంట్రాక్టర్ కూడా చేసిన పనుల బిల్లుల సబ్మిషన్ చేసుకోవడం తో ఈ జాప్యం జరిగిందని కాంట్రాక్టర్ తెలిపాడని, అదేవిధంగా కాంట్రాక్టర్ కనుక 15 రోజులలో పనులు పూర్తి చేయకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కోరడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ గౌడ్, మార్కా శీను గణేష్ ,శ్యామ్, బాలు,బంటి గౌడ్, బస్తీవాసులు ఆనంద్ సత్యనారాయణ, శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆదర్శ్‌నగర్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఆశీర్వాదాలు పొందారు



**అల్వాల్ ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** ఆల్వాల్ పరిధిలోని ఆదర్శనగర్ మైసమ్మ ఆలయంలో ఈరోజు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రాంత ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి, శాంతి కోసం ప్రార్థనలు చేశారు. స్థానిక భక్తులతో కలిసి ఆలయ కార్యక్రమాల్లో పాల్గొని, దేవతా ఆశీస్సులు పొందారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, యాదగిరి గౌడ్, అరవింద్, మహేందర్, సాజిద్, పిల్లె, పోచయ్య, సెంటిల్, అరుణ్, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడుతూ భక్తి వాతావరణంలో కార్యక్రమం సాగింది. స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలను విజయవంతం చేశారు.

# హరి శంకర్ గౌడ్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** కీ!!శే!! హరిశంకర్ గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘననివాళీలు అర్పించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,శేరిలి ంగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. నల్లగండ్ల గ్రామ మాజీ సర్పంచ్ కీ!!శే!! హరిశంకర్ గౌడ్ వర్ధంతిని పురస్కరించుకుని నల్లగండ్ల గ్రామంలోని వారి (తండ్రి)సమాధి వద్ద నియోజకవర్గం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రాజు,శ్రీనివాస్ రెడ్డి,మన్నేపల్లి సాంబశివ రావు,కట్ల శేఖర్ రెడ్డి,సౌందర్య రాజన్,నర్సింగ్ రావు,బాలకృష్ణ,జగదీష్,ముజీబ్ మరియు శ్రీ కృష్ణ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్



**తలకొండపల్లి ఏప్రిల్01 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలో 2026-27 సంవత్సరంలోని ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ బుధవారం ప్రారంభించారు. వేసవి కాలంలో కూలీలకు వడ దెబ్బ తగలకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో ఉదయం త్వరగా పనులు ముగించుకోవాలని కూలీలు మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 4 గంటల వరకు విశ్రాంతి తీసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబటి వెంకటేష్,పంచాయతీ కార్యదర్శి ఆశిష్ రెడ్డి,వార్డుసభ్యులు రావిచెడ్ స్వామిగౌడ్,కాడమోని,అంబటి లక్ష్మయ్య,కానుగుల మాధవి మల్లేష్,రాజమోని జ్యోతి లక్షయ్య,మద్దూరి మాదవి మహేష్,రాజమోని మంజుల శ్రీనివాస్,మెట్ ఈరమోని శ్రీను మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**- కల్యాణ లక్ష్మీ షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే**



**ఉప్పల్, ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి** ఉప్పల్ మునిసిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 172 మందికి కల్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఎమ్మెల్యే పరామర్శ



**తలకొండపల్లి ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తడిసిన భూపాల్ రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి బుధవారం హైదరాబాద్ కొత్తపేట్‌లోని ఓమ్నీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తడిసిన భూపాల్ రెడ్డిని పరామర్శించారు. అనంతరం వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. అనంతరం వారి కుమారులు తడిసిన నరేష్ రెడ్డి,తడిసిన ప్రదీప్ రెడ్డిలతో పాటు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఆయన వెంటా నియోజకవర్గ ముఖ్య నేతలుు ఉన్నారు.

## మీసేవ కేంద్రాల సర్వీసు ధరలు పెంపు

**తలకొండపల్లి ఏప్రిల్01 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో మీసేవ కేంద్రాల్లో సర్వీసు ధరలను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచారు. అన్ని సర్వీసులపై సుమారు 50 శాతం ధరలు పెంచారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఆదాయ,కుల, స్థానికత వంటి సర్టిఫికెట్ల జారీకి రుసుం రూ. 80 చేశారు. జనన ధ్రువీకరణ పత్రం రుసుం రూ. 62 చేశారు. ఈ పెంచిన యూజర్ చార్జీలు కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి రోజైన ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి వస్తాయని ఆ ఉత్తర్వులు ఇవ్వబడ్డాయి. మీసేవల నిర్వహణ ఖర్చులు పెరగడం,గత కొన్నేళ్లుగా చార్జీల సవరణ జరగడం మీసేవ నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. దీంతో ప్రజలపై మరింత ఆర్థిక భారం పెరుగునుంది..

# గడ్డం చంద్రకళ పెద్దకర్మలో కాంగ్రెస్ నాయకుల నివాళి

**మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాతృమూర్తికి ఘన స్మరణ**

**పామేన భీమ్ భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కుటుంబం హాజరు**

**సానుభూతి తెలిపిన నాయకులు, కార్యకర్తలు**



**మొయినాబాద్ ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి)**చేవెళ్ళ పార్లమెంట్ మాజీ ఎంపీ శ్రీ గడ్డం రంజిత్ రెడ్డి గారి మాతృమూర్తి శ్రీమతి గడ్డం చంద్రకళ పెద్ద కర్మ కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గారు పాల్గొని కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరై గడ్డం చంద్రకళ అమ్మకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు ఆమె చేసిన సేవలను స్మరించుకుంటూ, కుటుంబానికి ధైర్యం చెప్పారు. పామేన భీమ్ భరత్ మాట్లాడుతూ, గడ్డం చంద్రకళ అమ్మ గారి ఆశయాలు, విలువలు అందరికీ ఆదర్శమని తెలిపారు. ఆమె కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని తమ మద్దతును తెలిపారు. కార్యక్రమం ముగింపులో ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, ఏప్రిల్ 01. (ప్రజా జ్యోతి):** అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా గురువారం బొల్లారం లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించి దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ కదిర్వన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అరవింద్, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు శరత్, రామ్ పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ఆహ్వాన పత్రాలు, పలు సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, ఏప్రిల్01. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాల నుంచి గురువారం పలువురు ఎమ్మెల్యే శ్రీగణేష్ ను వారి నివాసంలో కలిసి తమ సమస్యలను వినతి పత్రాల ద్వారా అందజేశారు. ఆర్ పి లు, ఆశావర్కర్లు తమ వేతనాల పెంపు అంశాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరగా, మీ విలువైన సేవలను గుర్తించిన ప్రభుత్వం మీ జీతాల పెంపు పట్ల కృతనిశ్చయంతో ఉందని, ముఖ్యమంత్రి దృష్టిలో కూడా ఈ అంశం ఉందని, తప్పకుండా తాను కూడా వ్యక్తిగతంగా మాట్లాడుతానని చెప్పారు. అలాగే రేపటి హనుమాన్ జయంతి సందర్భంగా పలు కాలనీలు, బస్తీల నుంచి వచ్చి ఎమ్మెల్యేకు ఆహ్వానాలు అందించారు. పలు అంశాలపై ఎమ్మెల్యే వినతి పత్రాలు స్వీకరించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకు వెళ్ళి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు అవసరం

**-మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జామ్ రవి**

**శామీర్ పేట్, మార్చి 31, (ప్రజాజ్యోతి)** వేసవిలో ఎండలు ముదురుతున్న నేపథ్యంలో పాదాచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జామ్ రవి అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పోతారం చౌరస్తా సమీపంలో దాసరి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండల తీవ్రత రోజు రోజుకూ పెరిగిపోతున్నదని, నిత్యం పరిసర గ్రామాల నుంచి మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రానికి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముద్దం పాపి రెడ్డి, మాజీ సర్పంచ్ కాసుల బాలరాజ్,ఉమ్మడి శామీర్ పేట మండలం సూర్య రిపోర్టర్ తాటికొండ రవి గౌడ్,స్థానిక నాయకులు జెర్రిపోతుల నరసింహులు, తూమ్ వేణుగోపాల్, ర్యాకల రాజేంద్ర ప్రసాద్ గౌడ్, సత్యనారాయణ, షావుకారి,ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ దేవాలయ చెర్మెన్ గా ప్రవీణ్ రెడ్డి బాధ్యతలు

-ప్రమాణస్వీకారం చేయించిన దేవాదాయశాఖ అధికారి ప్రణీత్ కుమార్
-ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ఆలయాన్ని అభివృద్ధి చేయాలి
-చైర్మన్ తో పాటు పాలకవర్గానికి శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే
-నూతన చైర్మన్ కు ఘన సన్మానం
-భక్తుల సంఖ్య పెరిగేలా ప్రణాళిక చేయాలి
-నూతన టెక్నాలజీని ఉపయోగించి వెబ్ సైట్ ఓపెన్ చేస్తాం
-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





**తాండూరు ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి : –** తాండూర్ మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం నూతన చైర్మన్ గా పట్లోళ్ళ ప్రవీణ్ రెడ్డి, పాలకవర్గ సభ్యులచే దేవదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్(పరిశీలకులు ) స్థానిక ఈవో శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయించారు. దేవాదాయశాఖ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలంటూ ఆకాంక్షించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ కమిటీ చైర్మన్ తో పాటు పాలకవర్గం సమన్వయంతో పనిచేసి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. అలాగే నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ తో పాటు పాలకవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయంలో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడం కోసం సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. సమీప రాష్ట్రాలు అయినా తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రా, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తారని చెప్పారు. శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంను ప్రభుత్వ వెబ్ సైట్ లో చేర్చేటట్లు ప్రయత్నం చేస్తామని గుర్తు చేశారు. ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన ఆలయ కమిటీ చైర్మన్ కు 2 సంవత్సరాల కాలపరిమితి ఉంటుందని వెల్లడించారు. అదేవిదంగా నియోజకవర్గం లోని దేవాలయాలలో జుంటుపల్లి, శ్రీ భావిగి భద్రేశ్వర దేవాలయం, ఏకాంబరి, పోట్లి మహారాజ్ దేవాలయాలు అభివృద్ధి చందాయని చెప్పారు. ముస్లిం సోదరులకు మసీదులు, కబ్రస్తాన్, ఈద్గా ల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామన్నారు. అంతే కాకుండా క్రిస్టియన్ సోదరులకు కూడ చర్చిలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని మతాలు, కులాలకు సమానంగా అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పట్లోళ్ళ చంద్రకళ, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు వడ్డే శ్రీను, బాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు జెన్నె నాగప్ప, మాజీ సర్పంచ్ సాయిలు, నవీన్ రెడ్డి, సర్పంచ్ లు పటేల్ విజయ్ కుమార్, వై ప్రవీణ్ కుమార్ గౌడ్, వెంకట్ రెడ్డి, పండరి,మండల నాయకులు, కార్యకర్తలు,అధికారులు ఉన్నారు.

# మోత్కుపల్లి గ్రామానికి జాతీయస్థాయి పురస్కారం



**కోటపల్లి ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):** పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు, అన్న మాటను నిజం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. గ్రామ పంచాయతీ ప్రగతిలో దుసుకెళుతూ జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామం, గుడ్ గవర్నెన్స్,, విభాగంలో జాతీయ స్థాయిలో అవార్డు దక్కించుకోవడం జరిగింది జాతీయ పురస్కారాల అవార్డు సోంతం చేసుకుంది. ఆ గ్రామం గ్రామీణ పాలనతో దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2023, 2024, ఆర్థిక సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రామీణాభివృద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు,, దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలలో (డీడీయుపిఎస్ వీపి ) అవార్డు కైవసం చేసుకోని తెలంగాణ రాష్ట్రంలో సరికొత్త రికార్డు సృష్టించింది. మోత్కుపల్లి గ్రామ పంచాయతీ జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన తెలంగాణ రాష్ట్రంలో రెండు గ్రామాలు సొంతం చేసుకున్నాయి. అలాగే సంగారెడ్డి జిల్లా మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయతీ కుడా., విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో జాతీయ అవార్డుకు ఎంపీక అయింది. మోత్కుపల్లికి ఆవార్డు రావడం చాలా సంతోషకరంగా ఉంది, ఎంపీడీఓ సురేందర్ రెడ్డి కోట్ పల్లి, గ్రామీణభివృద్ధి పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనభరుస్తూ తెలంగాణ రాష్ట్రంలో మోత్కుపల్లి గ్రామ పంచాయతీ జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు గ్రామీణభివృద్ధి పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనభరుస్తూ తెలంగాణ రాష్ట్రంలో మోత్కుపల్లి గ్రామ పంచాయతీ జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు అభించింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు (డీడీయుపీఎస్ వీపి ) కింద తెలంగాణ రాష్ట్రానికి చెందిన పంచాయతీలకు అవార్డులు రావడం ఇందులో వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామ పంచాయతీ గుడ్ గవర్నెన్స్ విభాగంలో మొదటి అవార్డు సాధించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. గ్రామ స్థాయిలో పారదర్శక పరిపాలన, ప్రజల భాగస్వామ్యం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో చూపిన ప్రతిభకు గుర్తింపు లభిందన్నారు. ఇలాంటి విజయాలు ఇతర పంచాయతీలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అయన ఆశాభావం వ్యక్తం చేశారు, తెలంగాణ రాష్ట్రంలోనే మోత్కుపల్లి గ్రామం జాతీయ గుర్తింపు పోందడం హర్షనియం, బైండ్ల అమృతమ్మ నారాయణ, మోత్కుపల్లి గ్రామ సర్పంచు,కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాల గుడ్ గవర్నెన్స్ విభాగం కింద మోత్కుపల్లి గ్రామం మొదటి స్థానంలో నిలవడం చాలా సంతోకరంగా ఉంది. గ్రామ పంచాయతీ ప్రజలతో పాటు అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. 2023, 2024, లో ఆర్థిక సంవత్సరంలో గాను జాతీయ స్థాయి అవార్డు రావడం హర్షనియం, పి, పాండురంగారెడ్డి, మోత్కుపల్లి మాజీ సర్పంచు 2023, 2024, గాను ఆర్థిక సంవత్సరంలో గాను గుడ్ గవర్నెన్స్ జాతీయ స్థాయిలో ఎంపీక కావడం అవార్డు రావడం చాలా సంతోషకరంగా ఉంది. 2023,2024లో ఇంటి పన్నుల వసూలు, ఆన్లైన్ నమోదు, రికార్డుల నిర్వహణ గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాల్వాలు, స్మానవాటిక, క్రీడ ప్రాంగణం ఇంటి పన్నుల పారశాల మౌళిక వసతులు, తాగునీటి సదుపాయం వంటివి పూర్తి చేయడం జరిగిందని ఇందులో తెలంగాణ రాష్ట్రంలోనే రెండు గ్రామాలు జాతీయ ఆస్థాయిలో అవార్డు ప్రకటించడం ఇందులో మొదటి స్థానంలో మోత్కుపల్లి గ్రామం రావడం చాలా సంతోకరంగా ఉందని వారు పేర్కోన్నారు,

## బీసీ కాలనీ, టీచర్స్ కాలనీ లను సందర్శించిన జాయింట్ కలెక్టర్ -- పారుదల సదుపాయాల మెరుగుదల



**పరిగి, ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో బీసీ కాలనీ, టీచర్స్ కాలనీలను జిల్లా జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా బీసీ కాలనీలో ఇటీవల నిర్మించిన మురికినీటి కాలువను పరిశీలించారు. కాలనీలో వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు కాలువకు అనుసంధానంగా పైపులు అమర్చినట్లు అధికారులు తెలిపారు. ఈ చర్యల ద్వారా వర్షపు నీరు సులభంగా ప్రవహించేలా ఏర్పాట్లు చేసినట్లు 13వ వార్డు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ వివరించారు. అదేవిధంగా టీచర్స్ కాలనీతో పాటు బాలాజీ నగర్‌లోని సమస్యలను కూడా పరిశీలించిన జాయింట్ కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ పలు అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నరేష్, వారాల రవీందర్, ఎస్ భాస్కర్, డీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచుల సంఘం అధ్యక్షురాలిగా నీలమ్మ మహేష్ రెడ్డి



**కోటపల్లి ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):** కోటపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్ష ఎన్నికను బుధవారం రోజున సర్పంచులందరు సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని రాంపూర్ గ్రామానికి చెందిన డాక నీలమ్మామహేష్ రెడ్డిని సర్పంచులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఉపాధ్యక్షునిగా ఓగులపూర్ గ్రామ సర్పంచ్ చెన్నకర్ నీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలమ్మ మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి నన్ను సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము, సర్పంచుల పదవీకాలం ముగిసే కాలం వరకు సర్పంచుల సమస్యలపై అలాగే మండల అభివృద్ధిలో నా వంతు పాత్ర పూర్తిస్థాయిలో వహిస్తూ అందరికి అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులందరు పాల్గొనడం జరిగింది.

## 28 ఏళ్ల సేవకు ముగింపు -- పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ అలీమ్‌కు ఘన వీడ్కోలు



**పరిగి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** పంచాయతీ కార్యదర్శిగా 28 సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించిన అబ్దుల్ అలీమ్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సహోద్యోగులు, అధికారులు అలాగే స్థానిక ప్రజలు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికి కృతజ్ఞతలు తెలిపారు. అబ్దుల్ అలీమ్ పరిగి మండలంలో 18 సంవత్సరాలు, దోమ మండలంలో 10 సంవత్సరాలు సేవలందిస్తూ తన విధుల్లో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణకు నిలువుదొక్కిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆయన సేవా కాలంలో సహోద్యోగులు, అధికారులు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రజల నుండి కూడా విశేషమైన గౌరవాన్ని సంపాదించారు. ఆయన మార్గదర్శకత్వం, ప్రశాంతమైన నాయకత్వం అనేక మందికి స్ఫూర్తిగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. తన సేవల ద్వారా సమాజంపై సానుకూల ప్రభావాన్ని చూపిన ఆయన వారసత్వం భవిష్యత్తులో కూడా మార్గదర్శకంగా నిలుస్తుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యుబ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన పదవీ విరమణ జీవితం గడపాలని ఆకాంక్షించారు.

## రాపోలు-కాడ్లాపూర్ బిసి, ఎస్సి, ఎస్టి భూముల రక్షణకు పోరాటం: విశారదన్ మహారాజ్



**పరిగి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని రాపోలు, కాడ్లాపూర్ గ్రామాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూముల స్వాధీనం అంశంపై ఉద్రిక్తత నెలకొంది. ఈ నేపథ్యంలో బిసి, ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన రైతులు తమ భూములు కోల్పోతామనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై బిసి, ఎస్సి, ఎస్టి జేఎసి చైర్మన్ డా. విశారదన్ మహారాజ్ గ్రామాలను సందర్శించి రైతులతో సమావేశమయ్యారు. రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ యంత్రాంగం జీవో విడుదల చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. భూసేకరణ ప్రక్రియలో పారదర్శకత లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బిసి, ఎస్సి, ఎస్టి వర్గాల భూములను రక్షించేందుకు అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని విశారదన్ మహారాజ్ హెచ్చరించారు. ఇండస్ట్రియల్ కారిడార్ ప్రకటనను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరాటం ప్రారంభిస్తామని తెలిపారు. ఇక ఈ కారిడార్ పరిధిలో కొంతమంది ప్రభావశీలుల భూములు రక్షించబడుతున్నాయనే ఆరోపణలపై కూడా ఆయన స్పందిస్తూ, సాధారణ రైతులకు అన్యాయం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు గ్రామ సర్పంచ్ హేమలత కృష్ణ, కాడ్లాపూర్ సర్పంచ్ పుల్లెందర్, రాష్ట్ర అధ్యక్షుడు తోట్ల రాఘవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి బాలయ్య ముదిరాజ్, జిల్లా ఇంచార్జ్ తులసిగారి రవీందర్ మహారాజ్, జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ ముదిరాజ్ తదితర నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూ యువ వాహిని ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతోత్సవం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తా, హిందూ యువ వాహిని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూరారం రాకేష్



**కోడంగల్ ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి న్యూస్ :** బుధవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గల సిద్ధనోంపు శ్రీ వీర హనుమాన్ ఆలయంలో హిందూ యువ వాహిని ఆధ్వర్యంలో హనుమాన్ జయంతోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తా , హిందూ యువ వాహిని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూరారం రాకేష్ లు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం హిందూ యువ వాహిని ఆధ్వర్యంలో సిద్ధనంపు శ్రీ వీర హనుమాన్ ఆలయం నుండి శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర బైకు ర్యాలీ నిర్వహించారు. వీర హనుమాన్ శోభాయాత్ర మరియు బైక్ ర్యాలీని నందారం ప్రశాంత్ గుప్తా కాషాయ ధ్వజం జెండా ఊపి ప్రారంభించారు, శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర , బైక్ ర్యాలీకి యువకులు భారీగా తరలివచ్చి కోడంగల్ పురవీధుల గుండా అత్యంత వైభవోపేతంగా శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. మొదటగా సిద్ధనంపు శ్రీ వీర హనుమాన్ ఆలయం నుండి శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర బైకు ర్యాలీ గ అంబేద్కర్ చౌక్ , శివాజీ చౌక్, మీదుగా శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర దేవాలయం మీదుగా పురవీధుల గుండా కొనసాగుతూ ఆధ్యాంతం శ్రీ సీతారాముల బంటు అంజనీపుత్రుడు , బజరంగ్ బలి , వీర హనుమాన్ నామాలతో ప్రవీదుల గుండా అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గా వించారు. కార్యక్రమంలో రాజకీయాలకతీతంగా నాయకులు కార్యకర్తలు రాజు మరాఠా,శ్రీనివాస్, అంబాదాస్,శేఖర్, గంటి సర్వేశ్ , నిఖిల్ ,ఆదిత్య,బాకారం అరుణ్, శ్రీకాంత్ మరియు కుల మతాలకతీతంగా భక్తులు, పుర ప్రముఖులు పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వద్దకు చేరిన కల్లు పంచాయతీ

### -చెన్గేష్‌పూర్‌లో రెండుగా చీలిన కల్లు సొసైటీ
### -ఎమ్మెల్యే సమక్షంలోనే ఒకరిపై ఒకరు దూషణలపర్వం!
### -గీత కార్మికులకు న్యాయం చేస్తానన్న ఎమ్మెల్యే



తాండూరు ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి : – కల్లు గీత కార్మికుల కొట్లాట పంచాయతీ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనో రెడ్డి వద్దకు చేరుకుంది. తాండూరు మండల పర్యటనలో భాగంగా కొత్లాపూరు గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే వద్దకు తాండూరు మండలం చెన్గేష్ పూర్, కోనాపూర్ గ్రామాలకు చెందిన కల్లుగీత కార్మికుల కల్లు పంచాయతీ కొట్లాట అక్కడికి చేరింది. కల్లుగీత కార్మికుల మధ్య వచ్చిన సమస్యను పరిష్కరించేందుకు తగువిధంగా చర్యలు తీసుకుంటానని చెప్పిన ఎమ్మెల్యే సమక్షంలోనే రెండు వర్గాలుగా విడిపోయిన కల్లు సొసైటీ సభ్యులు ఒకరి పైన ఒకరు దూషణలు చేసుకుంటూ కల్లు పంచాయతీ కొట్లాట ఎమ్మెల్యే చూస్తుండగానే జరిగింది. రెండు సంవత్సరాలకు కుదుర్చుకున్న కల్లుగీత కార్మికుల సొసైటీ ఒప్పందాన్ని ఎవరి అనుమతి లేనిది మరో ఏడాది ఎలా పొడిగిస్తారు అంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. దీనిని గమనించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సంబంధిత శాఖ అధికారుల సమక్షంలో గీత కార్మికుల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో కల్లు గీత కార్మికులు వెనుతిరిగి వెళ్ళిపోయారు.

# “అబద్ధాల ప్రచారానికి ప్రజలే గుణపాఠం చెప్పారు: పరిగి కాంగ్రెస్ కౌన్సిలర్లు

**పరిగి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కింది. బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కాంగ్రెస్ కౌన్సిలర్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి కారణంగానే ప్రజలు వారికి గుణపాఠం చెప్పారని, రాష్ట్రంతో పాటు పరిగి మున్సిపల్‌లో కూడా ఓటమి పాలయ్యారని స్పష్టం చేశారు. అయినప్పటికీ వారికి కనువిప్పు కలగకపోవడం విచారకరమని అన్నారు. పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ---బిఆర్ఎస్ నాయకులు అబద్ధాల ప్రచారంలో రాష్ట్ర స్థాయి నుండి కింది స్థాయి వరకు నిష్ణాతులని విమర్శించారు. ప్రజలు వారి మాటలను నమ్మకపోవడంతో అధికారాన్ని కోల్పోయినా, ఇంకా అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఇటీవల జరిగిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఆధారాలు లేకుండా అవినీతి ఆరోపణలు చేయడం, కమిషనర్‌పై అనవసర విమర్శలు గుప్పించడం వారి అహంకారానికి నిదర్శనమని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి గత ప్రభుత్వ విధానాలను వివరించగా, వాటికి సంబంధించిన జీఓలు అలాగే ఖర్చుల వివరాలు అందిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అసత్య ప్రచారాలను మానుకోవాలని బిఆర్ఎస్ కౌన్సిలర్లకు హితవు పలికారు. గత 12 సంవత్సరాల పాటు పరిగి పట్టణాన్ని పాలించిన బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధి పనులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, కనీస మౌలిక



సదుపాయాలపై కూడా దృష్టి సారించలేదని గుర్తుచేశారు. ప్రస్తుతం ఎమ్మెల్యే టిఆర్ఆర్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో ప్రత్యేక నిధులు తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి సమయం ఇవ్వకుండా విమర్శలు చేయడం తగదని, మొదటి సమావేశంలోనే కావాలని రసభాస సృష్టించడం దురుద్దేశపూరిత చర్యగా అభివర్ణించారు. మీడియా ముందు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదని సూచించారు. అవినీతి ఆరోపణలకు ఆధారాలు ఉంటే సంబంధిత అధికారులను ఆశ్రయించాలని, చట్టపరమైన చర్యలు తీసుకునే వ్యవస్థ ఉన్నదని గుర్తుచేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ హనుమంతు నాయక్ (కమల్), కౌన్సిలర్లు ఎండీ ఏజాజ్, యూసఫ్, ఆరిఫ్, చంద్రయ్య, బాలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య వ్యవస్థపై స్పందించిన అధికారులు

### -జిన్నూర్తిలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్య వ్యవస్థ కథనానికి స్పందన
### -యుద్ధప్రాతిపాదిక చర్యలు చేపట్టిన పంచాయతీ అధికారులు
### -మురుగునీటి కాలువల తొలగింపుపై చర్యలు
### -నేటి నుండి గ్రామాలలో గ్రామసభలు





**తాండూరు ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి: –** జిన్నూర్తిలో అస్తవ్యస్తంగా మారిన పారిశుద్ధ్య వ్యవస్థ అనే ప్రజాజ్యోతి కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. బుధవారం రోజు గ్రామపంచాయతీ పరిధిలోని పలు వార్డులలో మురుగునీటి కాలువల తొలగింపుపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో పారిశుధ్య వ్యవస్థపై నిర్లక్ష్యం వహించడంతో ఆ కాలనీవాసులు అహగ్రంతో ఉన్నట్లు గుర్తించిన పంచాయతీ శాఖ అధికారులు యుద్ధప్రాతిపాదికన పనులు ప్రారంభించడం ప్రజల్లో ఊరట కలిగించింది. ఎటు చూసినా మురుగునీటి నిలువలు పందుల కొట్లాటలు అన్న చందంగా మారిపోయిన కాలనీలపై పాలకవర్గం స్పందించడంతో జెసిబి సహాయంతో మురుగునీటి కాలువల ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక చేశారు. ఎన్నో రోజులుగా నిలిచిపోయిన మురుగునీటిని బుధవారం తొలగించడంతో స్థానిక కాలనీకి చెందిన ప్రజలు సంతోషం వ్యక్తం


ప్రజాజ్యోతి

01 Apr 2026 - Page 13

జిన్నూర్తిలో అస్తవ్యస్తంగా మారిన పారిశుద్ధ్య వ్యవస్థ

చేస్తున్నారు. ఇకనుంచి అయినా పారిశుధ్య వ్యవస్థ పై ప్రణాళిక బద్ధంగా పనిచేస్తారనే నమ్మకం ప్రజల్లో కలిగిందని చెప్పొచ్చు. ఏది ఏమైనా ప్రజా జ్యోతి కథనంతో పారిశుధ్య వ్యవస్థ బాగు పడిందనే ప్రచారం గ్రామం సాగుతుంది. ఓవైపు ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయొద్దంటూ ప్రభుత్వం విస్తృత ప్రచారాలు చేస్తుంటే ఇక్కడ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు కూడా కనిపించడం లేదనే విమర్శలు ఉన్నాయి. మార్చ్ 6న ప్రారంభమైన 99 రోజుల ప్రణాళిక ఇప్పటికే 27 రోజులు గడిచిపోయాయి. ఇక నేటి నుండి గ్రామసభలు కూడ జరగనున్నట్లు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

# నేటి నుంచి వార్డు సభలు

### -స్థానిక కౌన్సిలర్ ఆధ్వర్యంలో విజయవంతం చేయాలి
### -తాండూరు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి

**తాండూరు ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి: –** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా నేటి నుంచి వార్డు సభలు జరగనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఉదయం 10 గంటలకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని వార్డులో స్థానిక కౌన్సిలర్ సమక్షంలో వార్డ్ సభలు నిర్వహించాలని సూచించారు. ఇట్టి సభకు స్థానిక ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే అక్రమ కార్యకలాపాలను సహించబోము

**-జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**-అక్రమ గ్యాస్ సిలిండర్లు, కుళ్ళిన మాంసం, కల్తీ ఐస్‌క్రీమ్ కేంద్రాల పైన టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడులు**









**పరిగి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే అన్వర్ పాషా తోపాటు వారి బృందం పరిగి పట్టణ పరిధిలో బుధవారం నిర్వహించిన దాడులలో అక్రమ గ్యాస్ సిలిండర్ల నిల్వ, కుళ్ళిన మాంసం విక్రయం నిబంధనలకు విరుద్ధంగా ఐస్‌క్రీమ్‌ల తయారీ చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మొదటి ఘటనలో, పరిగి విద్యానగర్ కాలనీకి చెందిన కృష్ణ (35) అనే వ్యక్తి తన నివాసంలో అక్రమంగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచినట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ తనిఖీల్లో 5 నిండుగా ఉన్న సబ్సిడీ సిలిండర్లు, 4 ఖాళీ సిలిండర్లు తోపాటు 3 కమర్షియల్ నిండు సిలిండర్లతో కలిపి మొత్తం 12 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. రెండో ఘటనలో పరిగి విద్యానగర్ కాలనీలో నివాసం వుండే మహ్మద్ ఖలీల్ (34) అనే వ్యక్తి తన మటన్ షాపునకు సంబంధించి సుమారు 35 కిలోల కుళ్ళిన మాంసాన్ని నిల్వ ఉంచినట్లు గుర్తించి, దానిని సీజ్ చేశారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. అదేవిధంగా, పరిగి మెయిన్ రోడ్డులో ఎలాంటి అనుమతులు లేకుండా, గడువు ముగిసిన ముడి సరుకులు, పారిశ్రామిక రంగులు ఉపయోగించి ఐస్‌క్రీమ్‌లు తయారు చేస్తున్న శ్రీ నిత్య ఐస్‌క్రీమ్ యూనిట్‌పై పోలీసులు దాడి చేశారు. దీని నిర్వాహకుడు వికారాబాద్‌కు చెందిన వర్కాల హన్మంతు (45) నుంచి సుమారు కల్తీ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మరో ఘటనలో సిద్ధార్థ కాలనీకి చెందిన కె. రమేష్ (42) తన నివాసంలోనే తయారీ తేదీ, గడువు తేదీలు లేకుండా మహా ఐస్‌క్రీమ్ పేరుతో ఐస్‌క్రీమ్‌లు తయారు చేస్తుండగా పట్టుబడ్డారు. పట్టుబడిన నిందితులందరినీ తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పరిగి పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, కేసులు నమోదు చేసి నట్లు ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఎటువంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని అన్నారు. కేవలం లాభాల కోసం కల్తీ ఆహార పదార్థాలు తయారు చేయడం, గడువు ముగిసిన లేదా కుళ్ళిన పదార్థాలను విక్రయించడం చాలా తీవ్రమైన నేరం అని, ఇలాంటి చర్యలు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయి అని తెలిపారు. అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ చేయడం కూడా చట్ట విరుద్ధమే కాకుండా, అగ్ని ప్రమాదాలకు దారితీసే ప్రమాదం ఉందని, ఇటువంటి నిర్లక్ష్య చర్యలు సమీప ప్రాంత ప్రజల భద్రతకు కూడా ముప్పుగా మారుతాయని అన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రత్యేకంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార పదార్థాల నాణ్యతపై అధికారులు మరింత కఠినంగా నిఘా ఉంచుతున్నారు. హోటళ్లు, మాంసం దుకాణాలు, ఐస్‌క్రీమ్ తయారీ కేంద్రాలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహించడం లేదా నిబంధనలకు విరుద్ధంగా నిల్వలు ఉంచడం పట్ల కఠిన చర్యలు తీసుకుంటాం అని జిల్లా ఎస్పీ అన్నారు. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాయి. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు," అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# మోత్కుపల్లి పంచాయతీకి జాతీయ అవార్డు

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలంలోని మోత్కుపల్లి గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన "దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారం" లభించింది. "గుడ్ గవర్నెన్స్" విభాగంలో ఈ అవార్డు రావడం విశేషం. గ్రామస్థులకు ఆన్లైన్ పౌర సేవలు అందించడం, భారత్‌నెట్ తో పాటు సి.ఎస్.సి సేవలను అందుబాటులో ఉంచడం, పంచాయతీ ఆదాయ-వ్యయాలు, అభివృద్ధి ప్రణాళికలను ఈ-గ్రామ్ స్వరాజ్ వెబ్‌సైట్‌లో నమోదు చేయడం వంటి పారదర్శక పరిపాలన కారణంగా ఈ గుర్తింపు లభించింది. అదేవిధంగా ప్రధాన మంత్రి జన ధన్ యోజన, ప్రధాన మంత్రి ముద్రా యోజన, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ఉమాంగ్ సేవలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ వంటి పథకాలను డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు చేరవేయడం కూడా కీలకంగా నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, డిపిఓ అభినందనలు తెలిపారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తోపాటు గ్రామ ప్రజల కృషిని ప్రశంసించారు.



# ఎమ్మెల్యే సహకారంతో బ్రాహ్మణ అభివృద్ధి చేసుకుందాం

**-10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం**

**-ఏఎంసీ చైర్మన్ జి మాధవరెడ్డి**





**బషీరాబాద్ ఏప్రిల్ 01ప్రజా జ్యోతి** తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో జీవన్గి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో (బర్కల వడ్డెర గల్లీ)లో ఎంజీఆర్ ఈజీఎస్ పథకం కింద రూపాయలు 10 లక్షల నిధులను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మంజూరు చేయగా, బుధవారం రోజు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాధవరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ, జీవన్గిని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకు వెళ్లాలని పేర్కొన్నారు. గ్రామ పెద్దల సహాయ సహకారాలతో ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బసప్ప, ఉప సర్పంచ్ జర్నప్ప, వార్డ్ మెంబర్ లక్ష్మణ్, నర్సింలు,దస్తయ గౌడ్, గుండప్ప, మోహిజ్, ఎంకప్ప,

# జీవన్గిలో ఈదుగా పనులు పరిశీలన అడిషనల్ కలెక్టర్ రాజేశ్వరి



**బషీరాబాద్ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో బర్కాల ఈదుగా పనులను పరిశీలించారు. ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్నాయని కాంట్రాక్ట్ తో మాట్లాడడం జరిగింది త్వరలోనే గేటు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ గారికి మాట్లాడడం జరిగింది. అనంతరం బషీరాబాద్ తాసిల్దార్ కార్యాలయం పరిశీలించారు తాసిల్దార్ సిబ్బందితో పెండింగ్లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేయాలని సిబ్బందికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సాహిదా బేగం, ఉప తాసిల్దార్ రుక్సానా బేగం, ఆర్ ఐ నాగార్జున రెడ్డి సిబ్బంది తదితరులు ఉన్నారు.

